




# లండన్‌లో దసరా సంబరాలు







లండన్: బ్రిటన్‌లోని ప్రవాస తెలుగు సంస్థలన్నీ కలిసి లండన్‌లో దసరా వేడుకలను ఘనంగా నిర్వహించాయి. అక్టోబర్ 11న బ్రెంట్ టౌన్ హాల్‌లో జరిగిన వేడుకలకు లండన్, స్కాట్‌లాండ్, మిడ్‌లాండ్స్, వేల్స్ ప్రాంతాల నుంచి భారీ సంఖ్యలో తెలుగువారు హాజరయ్యారు. యూరోపియన్ తెలుగు అసోసియేషన్ (ఈటీఏ), తెలుగు అసోసియేషన్ ఆఫ్ లండన్ (టీఏఎల్), తెలుగు అసోసియేషన్ ఆఫ్ స్కాట్‌లాండ్ (టీఏఎస్), మిల్టన్ కీనెస్ తెలుగు అసోసియేషన్, ఆంధ్రా అసోసియేషన్ (ఏఏ), మాంచెస్టర్ తెలుగు అసోసియేషన్ (మాటా), యూకే తెలుగు కమ్యూనిటీ నెట్‌వర్క్ ఆఫ్ యూత్ సంస్థలు ఈ వేడుకల్లో పాల్గొన్నాయి. తెలుగు సంస్థలు సంయుక్తంగా దసరా

వేడుకలు జరుపుకోవడం బ్రిటన్ ఇదే తొలిసారి.




'మా తెలుగు తల్లికి మల్లెపూదండ...' గీతాలాపనతో కార్యక్రమం ప్రారంభమయింది. ఈటీఏ అధ్యక్షుడు డాక్టర్ రాజశేఖర్ రెడ్డి ప్రారంభోపన్యాసం చేస్తూ తెలుగు ప్రజల ఐక్యత, పండుగల ప్రాముఖ్యత గురించి వివరించారు. టీఏఎల్ అధ్యక్షుడు డాక్టర్ రాములు ఆహూతులకు స్వాగతం పలికారు. టీఏఎస్ అధ్యక్షుడు శ్యామ్, ఏఏ ప్రెసిడెంట్ కాశీ విశ్వనాథ్, ఎమ్‌కేటీఏస్ శ్రీధర్, మాటా రషీద్ ప్రసంగిస్తూ తెలుగువారందరూ ఐక్యంగా ఉండాలని పిలుపునిచ్చారు.



అనంతరం జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను అలరించాయి. సంప్రదాయ సంగీతం, భరతనాట్యం, కోయ నృత్య విభాగాల్లో చిన్నారుల ప్రదర్శనఆకట్టుకుంది. ఈమని కళ్యాణి (వీణా విద్వాంసులు పద్మశ్రీ ఈమని శంకర శాస్త్రి కుమార్తె) వీణానాదం శ్రోతలకు వీనుల విందు చేసింది. కథక్ నృత్యకారిణి ముక్తి శ్రీ, భరతనాట్యకారిణి రాగసుధ ప్రద ర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. తెలుగు సినీ నేపథ్య గాయకుడు పార్థసారథి ఆలపించిన పాటలు శ్రోతలను ఆకట్టుకున్నాయి.

వేడుకలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన బ్రెంట్ కౌన్సిల్ మేయర్ రాల్ఫ్ ఫాక్స్‌ను డాక్టర్ రాములు సభకు పరిచయం చేశారు. వరంగల్ నుంచి వచ్చి లండన్‌లో స్థిరపడిన రచయిత్రి శ్రీమ మాచర్లను టీఏఎల్ ప్రధాన కార్యదర్శి బీ.రమా ఆహూతులకు పరిచయం చేశారు. భారతదేశంలో అనాథాశ్రమాలు, పాఠశాలు నడుపుతున్న సామాజిక శ్రీవా సంస్థ 'హీల్'కు డాక్టర్ రాగిణి రాజశేఖర్ రెడ్డి విరాళమందించారు. వేడుకలు విజయవంతం కావడం పట్ల నిర్వాహకులు సంతోషం వ్యక్తం చేస్తూ,

ఆహూతులకు ధన్యవాదాలు తెలిపారు.

Back to Listing Page

(0) Comments so far

## కామెంట్స్

Post Your Comments:

Submit



Entire Contents © 2008 Sakshi